RNI-TELTEL/2017/72695

26 జూన్ 2023

# శుభ తెలంగాణ

సోమవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :111

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## హన్మకొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం... నలుగురి దుర్మరణం

- కారును ఢీకొట్టిన టిప్పర్
- సంఘటన స్థలంలోనే మృతిచెందిన వ్యక్తులు
- మృతుల్లో ఇద్దరు మహిళలు
- మరణించినవారు వరంగల్ కాశీబుగ్గ సొసైటీకి చెందినవారిగా గుర్తింపు
- సమ్మక్క-సారలమ్మ దర్శనానికి వెళ్లి వస్తుండగా దుర్ఘటన



హన్మకొండ జిల్లాలో ఇవాళ రహదారి నెత్తురోడింది. ఆత్మకూరు, కటాక్షాపూర్ మధ్య ఓ కారును టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో నలుగురు దుర్మరణం పాలయ్యారు. వారంతా ఘటన స్థలంలోనే మృతి చెందారు. కారులో సమ్మక్క-సారలమ్మ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. ఎదురుగా వేగంగా వస్తున్న టిప్పర్... కారును బలంగా ఢీకొట్టింది. దాంతో కారు నుజ్జునుజ్జయింది. డ్రైవర్, మరికొందరు గాయపడ్డారు. క్షతగాత్రుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మరణించినవారు వరంగల్ కాశీబుగ్గ సొసైటీకి చెందినవారిగా గుర్తించారు.

- నాగర్ కర్నూలులో బీజేపీ నవ సంకల్ప సభ
- హాజరైన జేపీ నడ్డా, కిషన్ రెడ్డి, బండి సంజయ్
- తెలంగాణలో ఎవరూ సంతోషంగా లేరన్న నడ్డా
- బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని స్పష్టీకరణ
- తెలంగాణ ఏర్పడ్డాక ఒక్క కుటుంబం మాత్రమే బాగుపడింది



# తెలంగాణను కేసీఆర్ సర్వనాశనం చేశారు



హైదరాబాద్(శుభ తెలంగాణ): నాగర్ కర్నూలులో బీజేపీ నవ సంకల్ప సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జేపీ నడ్డా ప్రసంగిస్తూ... తెలంగాణలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని అన్నారు. తెలంగాణ కోసం ఎంతో మంది ఆత్మ బలిదానాలు చేశారని తెలిపారు. కానీ తెలంగాణ ఏర్పడ్డాక ఒక్క కుటుంబం మాత్రమే బాగుపడిందని, అది కేసీఆర్ కుటుంబం అని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణను కేసీఆర్ సర్వనాశనం చేశారని మండిపడ్డారు. తెలంగాణకు ప్రధాని మోదీ భారీగా నిధులు ఇచ్చారని జేపీ నడ్డా వెల్లడించారు. తెలంగాణ అభివృద్ధికి మోదీ సర్కారు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బలహీనవర్గాల అభివృద్ధికి మోదీ అనేక చర్యలు చేపట్టారని వివరించారు. మోదీ పాలనలో దేశం పురోగామి పథంలో పయనిస్తోందని పేర్కొన్నారు.

వివరాలు 2లో..

## ప్రధాని మోడీకి ఈజిప్ట అత్యున్నత పురస్కారం



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఈజిప్టులో పర్యటిస్తున్న ప్రధా నమంత్రి నరేంద్ర మోడీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం 'ఆ ర్డర్ ఆఫ్ ది నైల్' దక్కింది. ఈ జిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతా ఎల్-సిసి దీనిని అందజేసి సత్కరించారు. 1915లో ప్రా రంభించిన

వివరాలు 2లో..

## తోడేళ్లే గుంపుగా వస్తాయి.. అయినా సింహాన్ని ఓడిస్తాయా?



- తల్లులు, అక్కాచెల్లెళ్ల ఆశీర్వాదం ఉన్న సింహాన్ని తోడేళ్లు ఎలా వేటాడతాయన్న స్మృతి
- ప్రతిపక్షాల మీటింగ్ లక్ష్యం మోదీ కాదని వ్యాఖ్య
- దేశ ప్రజలు, ఖజానా కోసమే సమావేశమయ్యాయని ఆరోపణ

వివరాలు 2లో..

## మహారాష్ట్రపై కేసీఆర్ ఫోకస్

### నేటి నుంచి రెండ్రోజుల టూర్



- జాతీయ రాజకీయాల్లోకి కేసీఆర్
- బీఆర్ఎస్ పార్టీని విస్తరించేందుకు ప్రణాళికలు
- మహారాష్ట్రలో ఇప్పటికే నాలుగుసార్లు పర్యటించిన కేసీఆర్
- ఈసారి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి వెళుతున్న వైనం
- రోడ్డు మార్గంలో మహారాష్ట్ర వెళ్లి రానున్న కేసీఆర్

వివరాలు 2లో..

## ఉత్తరాఖండ్ లో భారీ వర్షాలు... నిలిచిన కేదార్ నాథ్ యాత్ర

- ఉత్తరాఖండ్ పై నైరుతి రుతుపవనాల ప్రభావం
- రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు
- కొండచరియలు విరిగిపడి మూసుకుపోయిన రోడ్లు
- సోన్ ప్రయాగ్ వద్ద కేదార్ నాథ్ భక్తులను ఆపేసిన అధికారులు



హైదరాబాద్(శుభ తెలంగాణ): నైరుతి రుతుపవనాల ప్రభావంతో ఉత్తరాఖండ్ లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. పలు చోట్ల కొండచరియలు విరిగిపడి రోడ్లు మూసుకుపోయాయి. రాష్ట్రంలోని పరిస్థితులను సీఎం పుష్కర్ సింగ్ ధామి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

వివరాలు 2లో..

## నా తండ్రి తప్పు చేశాడు.. క్షమించండి

- తన తండ్రి కబ్జా చేసిన భూమిని మున్సిపాలిటికీ ఇచ్చేస్తానన్న ముత్తిరెడ్డి కూతురు
- స్థలం చుట్టూ ముత్తిరెడ్డి వేయించిన గోడను కూల్చివేసిన భవాని రెడ్డి
- తన పేరుపై తండ్రి ముత్తిరెడ్డి అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపణ
- తన తండ్రి ఇలాంటి పని చేయాల్సింది కాదంటూ వ్యాఖ్య
- చేర్యాల ప్రజలను క్షమాపణ కోరుతున్నానని వెల్లడి



హైదరాబాద్(శుభ తెలంగాణ):జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ఆయన కూతు రు తుల్జా భవాని రెడ్డి మధ్య కొనసాగుతున్న వివాదం రచ్చకెక్కింది. సిద్ధిపేట జిల్లా చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దచెరువు మత్తడి

వివరాలు 2లో..

## అన్నా వస్తున్నా.. అడుగులో అడుగేస్తా.. చేతిలో చెయ్యేస్తా

- పాలిటిక్స్‌లోకి తిరిగి వస్తున్నానంటూ ఇటీవల ప్రకటించిన బండ్ల గణేశ్
- భట్టి విక్రమార్క 'పీపుల్స్ మార్చ్' పాదయాత్రలో పాల్గొననున్నట్లు వెల్లడి
- సూర్యాపేటకు వస్తున్నానంటూ ట్వీట్



వివరాలు 2లో..

## కాంగ్రెస్ అభ్యర్థులకు కేసీఆర్ ప్రతినెల పాకెట్ మనీ ఇస్తుండు

హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 30 మంది కాంగ్రెస్ అభ్యర్థులను సీఎం కేసీఆర్ పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు.



వివరాలు 2లో..

# తెలంగాణను కేసీఆర్ సర్వనాశనం చేశారు

- మొదటి పేజి తరువాయి

బీజేపీతోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యం అని నడ్డా ఉద్ఘాటించారు. ప్రధాని మోదీ పాలనలో పేదరికం తగ్గిపోయిందన్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. ప్రధాని ఆవాస్ యోజన కింద 4 కోట్ల మందికి ఇళ్లు నిర్మించామని వెల్లడించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు ఏటా రూ.6 వేల చొప్పున అందిస్తున్నామని తెలిపారు. ప్రపంచదేశాలతో పోల్చితే భారతదేశ ఆర్థికవ్యవస్థ దూసుకువెళుతోందని నడ్డా స్పష్టం చేశారు. మోదీ గ్లోబల్ లీడర్ అని ప్రపంచం కొనియాడు తోందని వివరించారు. మోదీని అందరూ పొగుడుతుంటే ద
కాంగ్రెస్ పార్టీ మాత్రం జీర్ణించుకోలేకపోతోందని నడ్డా విమర్శించారు. భారత ప్రజలంతా మోదీ వెంటే ఉన్నారని తెలిపారు.

# అన్నా వస్తున్నా.. అడుగులో అడుగేస్తా.. చేతిలో చెయ్యేస్తా

హైదరాబాద్ : సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ రాజకీయాల్లో మళ్లీ యాక్టివ్ అవుతున్నారు. తాను పాలిటిక్స్‌లోకి తిరిగి వస్తున్నానంటూ ఇటీవల ప్రకటన చేసిన ఆయన.. తాజాగా 'అన్నా వస్తున్నా' అంటూ మరో ట్వీట్ చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క చేపట్టిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్రలో పాల్గొననున్నట్లు చెప్పారు. భట్టిని కలిసేందుకు సూర్యాపేట వెళ్తున్నట్లు పేర్కొన్నారు. "అన్నా.. వస్తున్నా. అడుగులో అడుగేస్తా.. చేతిలో చెయ్యేస్తా. కాంగ్రెస్ కోసం.. పార్టీ అధికారం కోసం అన్నిటికీ సిద్ధపడి తెలంగాణ అభివృద్ధి కోసం మీరు చేస్తున్న ఈ అద్భుతమైన పాదయాత్రలో పాలుపంచుకోవడానికి, మిమ్మల్ని కలవడా నికి సూర్యాపేటకు వస్తున్నా జై కాంగ్రెస్.. జైజై కాంగ్రెస్" అని బండ్ల గణేశ్ ట్వీట్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో బండ్ల గణేశ్ చేరారు. ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావించారు. కానీ టికెట్ దక్కలేదు. పైగా పార్టీ ఓడిపోవడంతో క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నారు. తాజాగా తెలంగాణలో మారుతున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. రాజకీయాల్లోకి రీ ఎంట్రీ ఇస్తున్నారు.

# ఓ వంట వాడు.. దేశాధినేతకు ముచ్చెమటలు పట్టించాడు!

ఇప్పటికే ఉక్రెయిన్ తో యుద్ధంతో ప్రపంచ దేశాల నుంచి ఒత్తిడి ఎదుర్కొంటున్న రష్యాకు.. సొంతదేశంలోనే తిరుగుబాటు మొదలైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... వాగ్నర్ గ్రూప్ ప్రైవేట్ సైన్యం అధినేత ప్రిగోజిన్... నేరుగా అధ్యక్షుడు పుతిన్ కే వార్నింగ్ ఇచ్చాడు. దీంతో.. ఎవరీ ప్రిగోజిన్ అనే ఆసక్తి మొదలైంది. ప్రిగోజివ్.. వాగ్నర్ గ్రూప్ ప్రైవేట్ సైన్యం అధినేత అనే విషయం ఇప్పుడు ప్రపంచానికి తెలిసింది. ఈ సమయంలో వెన్నుపోటి పొడిచాడని అధ్యక్షుడు పుతిన్ కామెంట్స్ చేశారు. ఈ పదమే ఎందుకు ఉపయోగించి ఉంటారు.. ఇలా వెన్నుపోటు అని చెప్పడం వెనక పుతిన్ స్వీయ అనుభవం ఏమైనా ఉందా.. అనే విషయాలపై ఆన్ లైన్ లో సెర్చింగ్ మొదలైంది. దీంతో.. ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. అవును... ఒక్క 24గంటల పాటు రష్యా దేశాన్ని వణికించినంత పనిచేసిన ప్రిగోజివ్... ఒకప్పుడు వంట వాడు! అవును... రష్యాలోని అతి పెద్ద సిటీ అయిన పీటర్స్ బర్గ్ లోని చెఫ్ గా ఉంటూ రెస్టారెంట్లు ఓపెన్ చేశాడు ప్రిగోజివ్. అతని వంటలు బాగుండటంతో.. పుతిన్ తరచూ ఆ రెస్టారెంట్ కు వెళ్లి ప్రిగోజివ్ వండిన వంటలు తింటూ ఉండే వాడు. అలా పుతిన్ తో ఏర్పడిన పరిచయంతో.. ఆ తర్వాత ఏకంగా పుతిన్ వ్యక్తిగత వంట మనిషిగా మారిపోయాడు ప్రిగోజివ్! అధ్యక్ష భవనంలో పుతిన్ తినే తిండిని వండేది.. డిసైడ్ చేసేది ప్రిగోజివ్ అంటారు. ఇదే సమయంలో వీరిమధ్య అనుబంధం వంటలకు మాత్రమే పరిమితం అవాలేదని... పుతిన్ యుద్ధ రాజకీయ వ్యూహాల్లోనూ ప్రిగోజివ్ ఆలోచనలు ఉండేవని



కూడా ప్రచారం సాగుతుంది.
ఈ సమయంలో... కీలకమైన రహస్య ఆపరేషన్లను ప్రిగోజివ్ ద్వారా చేయిస్తూ ఉండేవారట పుతిన్. ఇలాంటివాటికోసమే... ప్రిగోజివ్ ఆధ్వర్యంలో వాగ్నర్ గ్రూప్ ఏర్పడిందని చెబుతున్నారు. అలా ఏర్పడిన ఈ గ్రూప్ ను ప్రైవేట్ సైన్యంగా తయారు చేయటంలో వందకు వంద శాతం ప్రిగోజివ్ పాత్ర ఉందని తెలుస్తుంది. అయితే రష్యాలో అఫీషియల్ సైన్యానికి ఎలాంటి జీతభత్యాలు సౌకర్యాలు ఉంటాయో.. అదేవిధంగా ప్రిగోజివ్ ఆధ్వర్యంలో వాగ్నర్ గ్రూప్ లోని ప్రైవేటు సైన్యానికి కూడా జీతాలు ఇతర అలవెన్సులు ఇస్తుంటారట. దీంతో పెద్ద ఎత్తున యువత ఈ సైన్యంలో చేరిందని తెలుస్తుంది. దీంతో ఇప్పుడు సుమారు 30వేలకు పైగా ప్రిగోజివ్ ప్రైవేట్ సైన్యం ఉందని చెబుతుంటారు.
ఇలా వీరిమధ్య బంధం కొనసాగుతున్న సమయంలో... ఉక్రెయిన్ యుద్ధం వచ్చింది. దీంతో తూర్పు ఉక్రెయిన్ లో రష్యా సైన్యానికి సాయం చేయటం కోసం ప్రిగోజివ్ ఆధ్వర్యంలోని వాగ్నర్ ప్రైవేట్ సైన్యాన్ని తరలించారు. అక్కడి నుంచి పుతిన్ %--% ప్రిగోజివ్ మధ్య గ్యాప్ వచ్చిందని తెలుస్తుంది. దీంతో ప్రిగోజివ్ శక్తిని తగ్గించాలని.. అతని సైన్యాన్ని కట్టడి చేయాలనే కుట్ర కుతంత్రాలు రష్యా సైన్యం నుంచి మొదలయ్యాయట.
దీంతో... రష్యా సైన్యం ద్వారా అధ్యక్షుడు పుతిన్ తనపై చేస్తున్న కుట్రను పసిగట్టిన ప్రిగోజివ్.. రష్యా సైన్యంపైనే తిరుగుబాటు చేయాలని ఫిక్సయ్యారు. కాగా.. ఒక్క రోజులో రష్యా అధి నాయకత్వానికి ముచ్చెమటలు పట్టించిన వాగ్నర్ గ్రూపు అధిపతి ప్రిగోజిన్... తాజాగా తన తిరుగుబాటును విరమించుకున్న సంగతి తెలిసిందే.

# శతాబ్ది.. రాజధానులకు మోడీ సర్కారు గుడ్ బై.. మరేం చేస్తారంటే?

బలమైన ముద్ర వేయాలంటే అందుకు తగ్గట్లు అడుగులు వేయాలి. తాము తప్పించి.. దేశాన్ని.. రాష్ట్రాన్ని మరెవరూ బాగు చేయలేదని తరచూ చెప్పుకునే అధికారపక్షాలు అందుకు అనుగుణంగా తీసుకొనే కొన్ని నిర్ణయాలు స్వార్థ పూరితంగా.. ప్రజల మీద భారం మోపేలా మారుతుంటాయి. తాజాగా కేంద్రంలోని మోడీ సర్కారు తీసుకునే కొన్ని నిర్ణయాలు ఈ తరహాలోనే ఉంటాయని చెబుతారు. తియ్యటి మాటలతో మనసు దోచుకునే మోడీ ప్రభావం ఎంతంటే.. ఆయన మాటలు విన్నంతనే ట్రాన్స్ లోకి వెళ్లిపోయి.. విచక్షణ మర్చిపోయే పరిస్థితి. ఆయన చెప్పిందే నిజమని నమ్మేయటం.. అప్పటికే కళ్ల ముందున్న వాస్తవాల్ని చూడటం మానేలా మెదడుకు కమాండ్స్ వెళ్లిపోతాయన్న విమర్శ ఉంది. రైల్వేల రూపురేఖల్ని మార్చేస్తానంటూ 2014 ఎన్నికలకు ముందు మోడీ అండ్ టీం చెబుతున్నప్పుడు దేశ ప్రజలు ఎన్నో కలలు కన్నారు. ప్రజారవాణాను భారతీయ ఆత్మకు తగ్గట్లు మార్పులు చేస్తే.. దేశానికి చాలా మార్పులు వస్తాయని భావించారు. కానీ.. జరుగుతున్నదేంటి? ఇప్పటికే ఉన్న రైళ్లను రద్దు చేయటం.. ప్యాసింజర్.. డెమో రైళ్లను తగ్గించేసి.. వాటి స్థానంలో కొత్త పేర్లతో స్పెషల్ సర్వీసుల్ని నడిపేస్తూ.. ప్రయాణికుల నెత్తి మీద భారాన్ని మోపే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇటీవల తెర మీదకు తీసుకొచ్చిన వందే భారత్ ట్రైన్ల గురించి గొప్పగా చెప్పుకునే మోడీ సర్కారు.. అదే వేగంతో.. ఇప్పటికే పలు ట్రైన్లు పట్టాల మీద పరుగులు తీస్తున్న విషయాన్ని మాత్రం మర్చిపోయేలా చేయటం తెలిసిందే. ఇటీవల ఒడిశాలో ప్రమాదానికి గురైన రైలు.. వందే భారత్ గరిష్ఠ వేగానికి ఇంచుమించు సమానం. మరి.. ఆ ట్రైన్ లో టికెట్ల ధర ఎంత? వందే భారత్ లో ఎంత? అన్నది లెక్కచూస్తే విషయం ఇట్టే అర్థమైపోతుంది. నిజానికి వందే భారత్ రైళ్ల వేగం ఒక మేజిక్ గా చెప్పాలి. ఎందుకుంటే.. ఆ రైళ్ల స్టాపుల్ని తగ్గించేయటం.. వీలైనంత వరకు సమయానికి వెళ్లేలా ప్లాన్ చేసిన కారణంగా



ప్రయాణ వేగం ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తుంది. వాస్తవం అయితే అది కాదనిపిస్తుంది. ఎందుకుంటే.. వందేభారత్ వేగానికి తగ్గట్లే.. పలు సూపర్ ఫాస్ట్ రైళ్లు.. దురంతో.. శతాబ్ది.. రాజధాని ఎక్స్ ప్రెస్ రైళ్ల వేగం కూడా వందే భారత్ తరహాలోనే ఉంటాయన్నది మర్చిపోకూడదు. కాకుంటే.. పాత కాలం కోచ్ ల స్థానంలో అప్ గ్రేడ్ చేసిన అత్యాధునిక కోచ్ లతో.. వాటి రంగులతో..కట్టిపడేసే ఇంటీరియర్ తో ఏదో అద్భుతం జరుగుతుందన్న ప్రచారం చేస్తున్నారు. ఇక్కడ గమనించాల్సిన కీలక విషయం ఏమంటే.. వందే భారత్ రైలు వేగానికి ఇంచుమించు దగ్గరగా ఉండే రైళ్ల టికెట్ల ధరల్ని వందే భారత్ టికెట్ల ధరల్ని సరిపోలిస్తే.. అసలు విషయం అర్థం కావటమే కాదు.. సర్కారు దోపిడీ మీద స్పష్టత వస్తుంది. వందేభారత్ రైళ్ల ద్వారా.. రైళ్ల వ్యవస్థను సమూలంగా మార్చేస్తున్నట్లుగా గొప్ప ప్రచారం చేసుకునే వేళ.. మరో దారుణ నిర్ణయాన్ని తీసుకున్నారు.ఇప్పటికే సూపర్ ఫాస్ట్ రైళ్లుగా పేరున్న శతాబ్ది.. రాజధాని రైళ్లకు మంగళం పాడేందుకు సిద్ధమవుతున్నారు. కొత్తగా పట్టాల మీదకు తీసుకొచ్చి.. సక్సెస్ అయిన వందే భారత్ రైళ్లను వీటి స్థానంలో పరుగులు తీయించాలన్న ఆలోచనతో రైల్వే శాఖ ఉంది. అందుకు తగ్గట్లే.. క్రమపద్ధతిలో వందే భారత్ ను ప్రమోట్ చేస్తున్న కేంద్ర రైల్వే శాఖ.. అదే సమయంలో ఇప్పటికే అందుబాటులో ఉన్న పలు సూపర్ ఫాస్ట్ రైళ్లకు మంగళం పాడేలా చేస్తోంది. ఇప్పటివరకు వందే భారత్ సిరీస్ లో సీటింగ్ రైళ్లు ఉండగా.. త్వరలో (వచ్చే ఏడాదికి) బెర్తులతో కూడిన వందే భారత్ లను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇందుకుగాను శతాబ్ది.. రాజధాని ఎక్స్ ప్రెస్ రైళ్లకు మంగళం పాడేస్తున్నారు. ప్రయాణికుల మీద భారాన్ని పెంచే దిశగా అడుగులు పడుతున్నాయి. భారత తొలి ప్రధాని నెహ్రూ శతజయంతికి గుర్తుగా శతాబ్ది (వందేళ్లు) పేరుతో 1988లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రైళ్లను తీసుకొచ్చింది. అదే సమయంలో 1969లో ఢిల్లీ-హౌరాల మధ్య తొలి రాజధాని ఎక్స్ ప్రెస్ ప్రారంభమైంది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 18 రాజధాని రైళ్లు నడుస్తున్నాయి. మోడీ మార్కు రైళ్లను ప్రమోట్ చేసేందుకు వందే భారత్ ను మార్పులు చేసి.. ఇప్పటికే తిరుగుతున్న శతాబ్ది.. రాజధాని రైళ్లను తీసేస్తున్నట్లుగా చెబుతున్నారు. అదే జరిగితే.. రైల్వేలలో ఘన చరిత్ర ఉన్న కొన్ని రైళ్లు గతకాలపు గురుతులుగా మారి.. చరిత్రలో మరుగన పడనున్నాయి. మోడీనా మజాకానా?

# తోడేళ్లే గుంపుగా వస్తాయి.. అయినా సింహాన్ని ఓడిస్తాయా?

ప్రతిపక్షాల సమావేశంపై కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సెటైర్లు వేశారు. తోడేళ్లే గుంపుగా వస్తాయని ఎద్దేవా చేశారు. శుక్రవారం నాటి ప్రతిపక్షాల మీటింగ్ లక్ష్యం ప్రధాని నరేంద్ర మోదీ కాదని, దేశ ప్రజలు, ఖజానా అని ఆరోపించారు.ఈ రోజు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ లో జరిగిన కార్యక్రమంలో స్మృతి ఇరానీ మాట్లాడుతూ.."తోడేళ్లు వేటకు వెళ్లినప్పుడు గుంపులుగా బయటకు వెళ్తాయి. కానీ తోడేళ్లు సింహాన్ని వేటాడడం అసాధ్యం. తల్లులు, అక్కాచెల్లెళ్ల ఆశీర్వాదం ఉన్న సింహాన్ని తోడేళ్లు ఎలా వేటాడతాయి" అని అన్నారు. "పాట్నాలో కమ్యూనిస్ట్ పార్టీ, కాంగ్రెస్ పార్టీల మధ్య పొత్తు కనిపించింది. కానీ కేరళలో మాత్రం కాంగ్రెస్ అధ్యక్షుడిని కమ్యూనిస్టు పార్టీ జైలులో పెట్టింది. అలానే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ.. లాలూ ప్రసాద్ యాదవ్ పాదాలను తాకారు. కానీ ఇదే మమత.. గతంలో పార్లమెంటులోనే లాలూ అవినీతిపరుడని అన్నారు" అని మండిపడ్డారు. శుక్రవారం పాట్నాలో జరిగిన సమావేశంలో మొత్తం 17 ప్రతిపక్ష పార్టీలు పాల్గొన్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించడానికి ఐక్యంగా పోరాడాలని, తమ విభేదాలను
పక్కనపెట్టి పనిచేయాలని తీర్మానించాయి.
ఈ కూటమికి పీడీఏ (పేట్రియాటిక్ డెమొక్రాటిక్ అలయన్స్)గా పేరు పెట్టినట్లు సమాచారం. జులై నెలలో సిమ్లాలో జరిగే సమావేశంలో అధికారికంగా ఈ పేరును ప్రకటించాలని ప్రతిపక్షాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## ప్రధాని మోడీకి ఈజిప్టు అత్యున్నత పురస్కారం

- మొదటి పేజి తరువాయి

ఈ పురస్కారాన్ని.. దేశంతోపాటు మానవాళికి విశేష సేవలందించే వివిధ దేశాల అధినేతలు, రాజులు, ఉపాధ్యక్షులకు అందిస్తున్నారు. తాజాగా మోడీకి ఈ పురస్కారం వరించింది. అంతర్జాతీయ స్థాయిలో ప్రధాని మోడీకి ఇది 13వ పురస్కారం కావడం విశేషం.
ఈజిప్టు పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ.. అక్కడి ఓ పురాతన మసీదును సందర్శించారు. మతపెద్దలతో కలిసి అల్- హకీం- మసీదును కలియదిరిగిన ఆయన.. ప్రార్థనా మందిరం గోడలు, తలుపులపై చెక్కిన శాసనాలను పరిశీలించారు. 11వ శతాబ్దానికి చెందిన ఈ మసీదులో ఇటీవల చేపట్టిన పునరుద్ధరణ పనులను దావూదీ బోహ్రా వర్గానికి చెందిన మతపెద్దలు మోడీకి వివరించారు.
11వ శతాబ్దంలో కైరోలోనే అతిపెద్ద మసీదుల్లో 'అల్- హకీం- మసీదు' ఒకటిగా నిలిచింది. వెయ్యేళ్ల చరిత్ర కలిగిన ప్రఖ్యాత మసీదు 13,560 చదరపు మీటర్ల పరిధిలో విస్తరించింది. ఇందులో ప్రధాన ప్రార్థనా మందిరమే ఐదువేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. దీనిని ఫాతిమిద్‌కు (అరబ్ మూలాలున్న ఇస్మాయిలీ షియా వర్గం) చెందిన దావూదీ బోహ్రా వర్గం వారు ఇటీవల పునరుద్ధరించారు. ఈజిప్టుకు చెందిన ఈ దావూదీ బోహ్రాలు.. తొలుత యెమెన్, అక్కడ నుంచి భారత్‌కు వచ్చి స్థిరపడ్డారు. భారత్‌లో ఈ వర్గం జనాభా సుమారు 5 లక్షల వరకు ఉంటుందని అంచనా.
అంతకుముందు.. కైరో ఎయిర్ పోర్టులో ప్రధాని మోడీకి ఈజిప్ట్ ప్రధాని మోస్తఫా మడ్‌బౌలీ ఘన స్వాగతం పలికారు. ఆలింగనం చేసి వెల్ కమ్ చెప్పారు. ప్రధాని మోడీ గార్డ్ ఈజిప్టు సేనల గౌరవ వందనం స్వీకరించారు. 1997 తర్వాత భారత ప్రధాని ఈజిప్టులో పర్యటించడం ఇదే తొలిసారి. ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా ఎల్-సిసి ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ ఈజిప్టులో రెండు రోజులు పర్యటించనున్నారు.

## మహారాష్ట్రపై కేసీఆర్ ఫోకస్

**హైదరాబాద్ :**టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చి జాతీయ రాజకీయాల్లో శంఖారావం పూరించిన తెలంగాణ సీఎం కేసీఆర్... పొరుగునే ఉన్న మహారాష్ట్రపై దృష్టి సారించారు. ఇప్పటికే నాలుగు పర్యాయాలు మహారాష్ట్రలో పర్యటించిన కేసీఆర్... మరోసారి పర్యటించేందుకు సిద్ధమయ్యారు. రేపటి నుంచి రెండ్రోజుల పాటు కేసీఆర్ మహారాష్ట్రలో పర్యటించనున్నారు. జూన్ 26 ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో మహారాష్ట్ర వెళ్లనున్నారు. రాత్రికి షోలాపూర్ లో బస చేస్తారు. షోలాపూర్ లో స్థానిక రాజకీయ నేత భగీరథ్ బాల్కే సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నారు. అనంతరం మహారాష్ట్ర నేతలు, తెలంగాణ నుంచి వలస వెళ్లిన చేనేత కుటుంబాలతో కేసీఆర్ భేటీ కానున్నారు. ఈ నెల 27న ఉదయం పండరీపూర్ లో విఠోబా రుక్మిణీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆ తర్వాత దారాశివ్ జిల్లాలోని తుల్జా భవానీ అమ్మవారి శక్తి పీఠాన్ని కూడా కేసీఆర్ సందర్శించనున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. ఈసారి కేసీఆర్ చేపట్టే రెండ్రోజుల పర్యటనకు ఓ ప్రత్యేకత ఉంది. ఈసారి కేసీఆర్ వెంట మహారాష్ట్రకు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు భారీగా తరలి వెళ్లనున్నారు. మహారాష్ట్రలో బీఆర్ఎస్ ను విస్తరించడమే ప్రధాన లక్ష్యంగా కేసీఆర్ తన కార్యాచరణను ముందుకు తీసుకెళుతున్నారు.

## ఉత్తరాఖండ్ లో భారీ వర్షాలు... నిలిచిన కేదార్ నాథ్ యాత్ర

- మొదటి పేజి తరువాయి

ప్రముఖ పుణ్యక్షేత్రం కేదార్ నాథ్ వద్ద కూడా భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, కేదార్ నాథ్ యాత్రను నిలిపివేశారు. గౌరీ కుండ్ నుంచి కేదార్ నాథ్ వరకు విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో సోన్ ప్రయాగ్ నుంచి బయల్దేరిన భక్తులు ఆగిపోవాలని అధికారులు స్పష్టం చేశారు. నేటి ఉదయం 8 గంటల వరకు సోన్ ప్రయాగ్ నుంచి 5,828 మంది భక్తులు కేదార్ నాథ్ బయల్దేరారు. అయితే వీరు ముందుకు వెళ్లేందుకు అధికారులు అనుమతించలేదు. రానున్న 24 గంటల్లో ఉత్తరాఖండ్ లోని 7 జిల్లాలకు వాతావరణ సంస్థ భారీ నుంచి అతి భారీ వర్ష సూచన జారీ చేసింది. ఆరెంజ్ అలర్ట్ నేపథ్యంలో, కేదార్ నాథ్ వెళ్లే భక్తులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు

## కాంగ్రెస్ అభ్యర్థులకు కేసీఆర్ ప్రతినెల పాకెట్ మనీ ఇస్తుండు

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో బీజేపీ గెలవొద్దనే ఉద్దేశ్యం తోనే కేసీఆర్ ఇలా చేస్తున్నరని చెప్పారు. 30 మంది కాంగ్రెస్ అభ్యర్థులకు కేసీఆర్ ప్రతినెల పాకెట్ మనీ ఇస్తున్నారని బండి సంజయ్ తెలిపారు. గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు బీఆర్ఎస్ లోకి వస్తారన్న విషయం కేసీఆర్ కూడా తెలుసునని అందుకే వారిని పెంచి పోషిస్తున్నాడని ఆరోపణలు గుప్పించారు. రాష్ట్రంలో జరిగిన అన్ని ఉపఎన్నికల్లో కూడా బీజేపీనే గెలిచిందని, కాంగ్రెస్ కు డిపాజిట్లు కూడా రాలేదని బండి సంజయ్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి పోటీచేస్తాయని ఆ పార్టీ అగ్రనేతలు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జానారెడ్డి నేతలు చెబుతున్నారని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు బీజేపీ వైపే ఉన్నారని, బీజేపీనే అధికారంలోకి వస్తుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రత్యామ్నయం బీజేపినే అని చెప్పుకొచ్చారు.

## నా తండ్రి తప్పు చేశాడు.. క్షమించండి

- మొదటి పేజి తరువాయి

భూమిని తన తండ్రి కబ్జా చేశారని, ఆ భూమిని తన పేరుపై తండ్రి ముత్తిరెడ్డి అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని ఆమె ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ రోజు కీలక పరిణామం చోటు చేసుకుంది. పెద్ద చెరువు వద్ద తన పేరిట ఉన్న 1270 గజాల స్థలం చుట్టూ ముత్తిరెడ్డి ఏర్పాటు చేసిన గోడను భవాని రెడ్డి కూల్చేశారు. ఆ స్థలాన్ని కోర్టు ద్వారా చేర్యాల మున్సిపాలిటీకి తిరిగి అప్పగిస్తానని ఆమె ప్రకటించారు. చేర్యాల పెద్ద చెరువు మత్తడి వద్ద తన పేరున రిజిస్ట్రేషన్ చేసిన స్థలంలో భవానీ ఈ ప్రకటన చేశారు. ఎమ్మెల్యేగా ఉంటూ యాదగిరిరెడ్డి ఇలాంటి అక్రమ రిజిస్ట్రేషన్ చేయడం తప్పు అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు రూ.వెయ్యి కోట్ల ఆస్తులున్నాయని. అయినా ఆయన ఇలా చేయడం సరికాదన్నారు. తప్పు జరిగిపోయిందని, క్షమించాలని అన్నారు. "నా తండ్రి ఊరి భూమి కబ్జా చేసి నా పేరున రిజిస్ట్రేషన్ చేసినందుకు నేను చేర్యాల ప్రజలను క్షమాపణ కోరుతున్నాను" అంటూ భవానీ పేర్కొన్నట్లుగా ఉన్న బోర్డును ఆ స్థలంలో పెట్టారు.

శుభ తెలంగాణ
సోమవారం 26 జూన్ 2023 | మేడ్చల్
www.subhatelangana.in


# మున్నూరు కాపులు సంఘటితమై ఆర్థికంగా ఎదగాలి.......

## మున్నూరు కాపు తొర్రూర్ డివిజన్ ప్రెసిడెంట్ జలగం శ్రీనివాస్



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**(మున్నూరు కాపులు సంఘటితమై ఆర్థికంగా ఎదగాలని తొర్రూరు మున్నూరు కాపు సంఘం డివిజన్ ప్రెసిడెంట్ జలకం శ్రీనివాస్ అన్నారు ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులు సంఘటితంగా ఆర్థికంగా ఎదగాలన్నారు మున్నూరు కాపులు బీసీ కులాల జాబితా డి గ్రూపులో ఒక ప్రధానమైన కులం మున్నూరు కాపులు వీరు ప్రధానంగా వ్యవసాయదారులు అలాగే వీరు చిన్న సన్న కారు రైతులతో పాటు పెద్ద రైతులు తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో మోతుబరి రైతులుగా భూస్వాములుగా కూడా ఉన్నారన్నారు వీరు గ్రామాల్లో పట్వారి పటేల్ గా పోలీస్ పటేల్ గా ఉన్నారన్నది మున్నూరు కాపులు గుర్తు చేసుకోవాలన్నారు అదేవిధంగా మన మున్నూరు కాపుల ఐక్యత చాటడం కోసం శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్ట చేయడం కోసం మున్నూరు కాపు కులస్తుల మీటింగును బుధవారం రోజు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు కావున తొర్రూరు మున్నూరు కాపు కులస్తులందరూ బుధవారం 10 గంటలకు పాటిమీద దేవాలయంలో మున్నూరు కాపు కులస్తుల మీటింగ్ ఉన్నందున మున్నూరు కాపు కులస్తులు తప్పకుండా హాజరు కాగలరు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కులస్తులు తదితరులు పాల్గొన్నారు

## తేజస్విని రెడ్డికి ఎమ్మెల్యే మంచిరెడ్డి నివాళి..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :**లండన్ లో దుండగుడి చేతిలో హత్యకు గురైన తేజస్విన్ రెడ్డి మృతదేహం ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి బ్రాహ్మణపల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి తేజస్విన్ రెడ్డి మృతి దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**ఖబర్దార్ కౌశిక్ రెడ్డి అంటూ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని యాచారం మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నీలం శ్రీకాంత్ ముదిరాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్ లను కించపరిచే విధంగా మాట్లాడినందుకు నిరసనగా సాగర రహదారిపై రాస్తారోకో నిర్వహించి ఆయన దిష్టిబొమ్మదగ్ధం చేశారు. వెంటనే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, బిక్షపతి, యారా వెంకటేష్, దుర్గయ్య, శ్రీనివాస్, అశోక్, నరసింహ, శ్రీను, మహేందర్ వెంకటేష్, నగేష్, గాలయ్య యాదగిరి, మహేందర్, రమేష్, నీలం రమేష్, పుచ్చల శీను తదితరులు ఉన్నారు.

## ఘనంగా శారదనగర్లో యోగాదినోత్సవ వేడుకలు...

- కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి...



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ నియోజకవర్గం శారద నగర్ సంక్షేమ సంఘం లో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ కళ్యాణ్ నవజీవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం ఆధ్యాత్మిక పురాతన సంస్కృతి అయిన యోగా ద్వారా ఎటువంటి ప్రతికూలమైన వాతావరణనైనా ఎదుర్కొనే సమర్థతను యోగా ధ్యానం పొందవచ్చునని అన్నారు. యోగా ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యం సంరక్షణ, ఏకాగ్రత పెరిగేకొద్దీ ఎక్కువ జ్ఞానాన్ని ఆర్జించవచ్చునని అది మనసును, ఆత్మను, శరీరాన్ని ఏకం చేసే మహోన్నతమైన సాధనమని అందరూ ప్రతి రోజు యోగా ఆసనాలు అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు, కాలనీవాసులు, భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రజకులు ఐకమత్యంగా ఉండి హక్కుల కొరకు పోరాడాలి .....



**శుభ తెలంగాణ :**బోనగిరి లింగమూర్తి మండల కేంద్రమైన పెద్ద వంగర గ్రామంలోని రజక వార్డులో బోనగిరి లింగమూర్తి మండల రజక సంఘం అధ్యక్షుని ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకొని ఈ విధంగా మాట్లాడారు రజకులు ఐకమత్యంతో ఉంటే ఎలాంటి హక్కులను అయినా సులువుగా సాధించవచ్చు అన్నారు .కొంతమంది మనకులము వారే రాజకీయ లబ్ధి కోసం రజకుల ఐకమత్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రలోభాలకు తావివ్వకుండా రాజకీయపరంగా పనిచేసిన వారికే గుర్తింపు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా మన కులవృత్తిదారులకు ప్రభుత్వము ప్రవేశపెట్టిన పథకం ద్వారా ఇచ్చే ఆర్థిక సహాయాన్ని రెండు లక్షల రూపాయల చొప్పున దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని మండల రజక సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు అదేవిధంగా అర్హులైన రజకులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టించాలని, రజక బంధు ద్వారా కుటుంబానికి 5 లక్షల రూపాయల చొప్పున చెల్లించి రజకులను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు ఇట్టి కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎదునూరి సమ్మయ్య కుల పెద్దలు చిన్నన్న బిక్షము యువకులు యాకయ్య మహేష్ ఎర్రన్న నిరంజన్ చరణ్ శివ, గౌరీ రాము తదితర గ్రామ ముఖ్యులు పాల్గొన్నారు

## త్వరలో గౌరవ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారిచే మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుంది

### BRS మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య పెద్దవంగర తెలిపారు.



**శుభ తెలంగాణ :** మండల %దీ=ా% పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకులతో ఏర్పాటు చేసిన సమావేశ%శీ%లో మాట్లాడుతూ త్వరలో తండ గ్రామపంచాయతిలు మరియు వివిధ గ్రామాలలో జరిగిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు చేయనున్న సందర్భంగా ఆయా గ్రామాల ముఖ్యనాయకులతో జరిగిన పనులపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రాంచంద్రయ్య శర్మ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్,మండల నాయకులు దుంపల సమ్మయ్య,చిన్నావంగరా గ్రామ రైతు కోఆర్డినేటర్ పాకనాటి ఉపేందర్ రెడ్డి, సర్పంచ్లు గుగులోత్ పటేల్ నాయక్, ధరవత్ రాజేందర్, ధరవత్ భీమా,%దీ=ా% నాయకులు జాటోత్ పులసింగ్, జాటోత్ హేమని, గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్యా దాస్రు, అంగోత్ రవి, ధరవత్ బుజ్జి, %తీఎ%తండా పార్టీ కార్యదర్శి బానోత్ సోమన్న,పడమటి తండా పార్టీ ఉపాధ్యక్షులు భూక్యా అంజయ్య, నాయకులు జాటోత్ శక్రు, ధరవత్ గణేష్,పానుగోత్ రఘులాల్, మరాఠి వెంకటనర్సు, చిలుసాని సాయి తదితరులు పాల్గొన్నారు...

## కే టీ ఆర్ సభ వాయిదా



**శుభ తెలంగాణ :** తిరుమలగిరి మండల రిపోర్టర్ ఉదయ్ కుమార్ 27వ తేదీన జరగనున్న తుంగతుర్తి ప్రగతి నివేదన సభ కొన్ని అనువాద కారణాలవల్ల ఈనెల 29 అనగా గురువారం రోజుకు మార్చారు కావున ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి ప్రజలు కార్యకర్తలు గమనించగలరని ఒక ప్రకటనలో తెలిపారు

## సోమవారం ఏబీవీపి ఆధ్వర్యంలో పాఠశాలల బంద్..




**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపి) ఆధ్వర్యంలో సోమవారం తేదీ 26-6-2023 రోజున రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగింది అని ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగదారి సిద్దు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగింది అని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌలిక సదుపాయాలు కల్పించాలి అని, ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీ నియంత్రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగింది అని తెలిపారు.

## వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువత





**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,జీడిమెట్ల డివిజన్ లోని అంగడిపెట్ లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో చైతన్య సాయి గౌడ్ మరియు వారి మిత్రబృందం రెండు వందలమంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరియు కుత్బుల్లాపూర్ లో మార్పును కోరుకుంటున్నారని,అందుకే అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని,దానికి ఉదాహరణే ఈరోజు ఇంత పెద్ద సంఖ్యలో యువత చేరడమే నిదర్శనం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అర్.లక్ష్మి,ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్,129 సూరారం డివిజన్ ఇంఛార్జి నీలి రహ్మతుల్లా, ఓబిసి సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ భరత్ గౌడ్,రాముగౌడ్,ధ్రువ,భాస్కర్,పూర్ణచందర్,బత్తుల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30న జరిగే డిగ్రీ హిస్టరీ ఎక్జామ్ తేదీని మార్చాలి

### SFI తొర్రూర్ మండల కమిటీ డిమాండ్..

**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** ఈ నెల 30 వ తారీఖు కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ 6 వ సెమిస్టర్ హిస్టరీ పరీక్ష తేదీని మార్చాలని SFI మండల అధ్యక్ష ,కార్యదర్శులు ఈదురు అజిత్, MD అమీర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా SFI ఆద్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 30 నుండి 10 వరకు CPGET ఎక్జామ్ ఉండడం వలన దూర ప్రాంతాల విద్యార్థులు,ఉదయం డిగ్రీ ఎక్జామ్ రాసి,మద్యాహ్నం CPGET ఎక్జామ్ కు హజరు కాలేరు.... కావున తక్షణమే ఈ నెల 30 నుండి 10 వ తేదీ వరకు జరిగే పరీక్షలు వాయిదా వేయాలి... నిర్లక్ష్యం కారణంగా డిగ్రీ పరీక్షలు అలస్యం అయ్యాయి...కావున యూనివర్సిటీ అధికారులు తక్షణమే స్పదించి,6వ సెమిస్టర్ హిస్టరీ ఎక్జామ్ తేదిని మార్చాలని డిమాండ్ చేశారు.. తేదినీ మార్చని యెడల డిగ్రీ విద్యార్థులతో యూనివర్సిటీ ముట్టడిస్తాం అని హెచ్చారించారు.. ఈ కార్యక్రమంలో మహేష్,నవీన్ ,ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు

## దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు దళిత బంధు పథకం-ఎర్రబెల్లి దయాకర్ రావు

- పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారిని హనుమకొండ క్యాంప్ ఆఫీస్ లో పెద్ద వంగర మండల బి ఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుక బిక్షపతి



**శుభ తెలంగాణ :** మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది పెద్ద వంగర మండలంలోని అన్ని గ్రామాలకు దళిత బంధు పథకాన్ని ఇవ్వాలని కోరడం జరిగినది మరియు పెద్ద వంగర గ్రామంలో ఉన్నటువంటి దళితల సమస్యలను వివరించగా మంత్రిగారు సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ చిలుక బిక్షం బి ఆర్ఎస్ పార్టీ నాయకులు చిలక సోమయ్య చిలుక పస్తాల వెంకటయ్య చిలుక పవన్ జలగం జంపయ్య జలగం వెంకటయ్య జలగం యాకయ్య చిలుక వెంకటయ్య సుంకరి ఎల్లయ్య మరియు బి ఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు చిలుక సిద్దు చిలుక మహేష్ చిలుక సతీష్ తదితరులు పాల్గొన్నారు

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
సోమవారం | మేడ్చల్
26 జూన్ 2023
www.subhatelangana.in



# అత్యాధునిక కమ్యూనిటీ హాల్ నిర్మించుకుందాం...

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి...



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలోని ఇంద్ర ప్రస్తా కాలనీ ఫేస్ – 1 కాలనీవాసుల కోరిక మేరకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కాలనీని సందర్శించారు. కాలనీ వాసులు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాలనీ నందు గతంలో మన కూరగాయల కార్యక్రమంలో భాగంగా కూరగాయలు అమ్ముకోవడానికి మా యొక్క కాలనీ స్థలం ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఆస్థలం ఖాళీగా ఉండడంతో నూతన కమిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. పక్కనే ట్రయాంగిల్ పార్క్ పూర్తిగా పిచ్చిమొక్కలను తొలగించి చదును చేసి పిల్లలకు ఉపయోగపడే విధంగా చేయాలని కోరారు. కాలనీలో కొంతమేర డ్రైనేజీ వ్యవస్థ ఆధునికరణ, నూతన సీసీ కెమెరాలు మంజూరు చేయాలని కోరారు. సుధీర్ రెడ్డి స్పందించి తప్పకుండా మీ యొక్క సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. కొంతమేర పనులు ఆలస్యం అయినా తప్పకుండా అమలు చేస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో నిర్మించే కమ్యూనిటీ అద్భుతమైన డిజన్తో నిర్మించడం జరుగుతుంది. ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. మీ సహాయ, సహకారాలు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం డివిజన్ బారాస పార్టీ డివిజన్ అధ్యక్షులు సత్యం చారి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్, కాలనీవాసులు యాదగిరిరెడ్డి, శ్రవణ్, రామ్రెడ్డి, నాగభూషణం, ఆంజనేయులు, పాపిరెడ్డి, వెంకట్రాంరెడ్డి, వెంకట్రావు, శ్రీనివాస్ గౌడ్, మల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసే అధికారాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే జీవోను వెంటనే రద్దు పరచాలి



**శుభ తెలంగాణ :**ఈరోజు పెద్దవంగర మండల టిపిటిఎఫ్ సబ్ కమిటీ సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య. మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ గారలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను స్వచ్ఛంద సంస్థలు పర్యవేక్షణ చేసే అధికారాన్ని జీవోల ద్వారా ఈయడం అంటే ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటుపరం దిశగా కొనసాగించడానికి మాత్రమే ఈ నిర్ణయం తీసుకున్నదని అన్నారు దీనివలన ప్రైవేటు వ్యక్తులు హాజీ మహేష్ చేస్తూ విద్యావ్యవస్థను సమాజంలో చిన్న సూపు చూసే విధంగా ప్రయత్నం చేస్తాయని ప్రభుత్వ విద్య పట్ల ప్రజలకు వ్యతిరేక భావం కలిగే విధంగా పర్యవేక్షణ జరుగుతుందని కావున ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలోనే సరి అయినా పర్యవేక్షణ చేసి ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడాలని కోరారు లేనియెడల ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకోవడం కొరకు ఉపాధ్యాయ వర్గం ఉద్యమాల కైనా సిద్ధంగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్ నాయక్ చింతల సురేష్ వి శ్రీనివాస్ మురళి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## జీ హై స్కూల్ ప్రిన్సిపాల్, ముగ్గురు టీచర్ల మీద కేసు..!

- బాలిక ఓ మెజిస్ట్రేట్ కుమార్తె...
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది...




**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** పాఠశాల విద్యార్థినిని హిజాబ్ తీసివేయాలని ఉపాధ్యాయురాలు కోరడం వివాదాస్పదమైంది. చివరకు పోలీసు కేసు వరకు వెళ్లింది. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ పాత నేషనల్ హైవే రోడ్డులోని జీ హై స్కూల్లో పదో తరగతి చదువుతున్న బాలిక హిజాబ్ లో గురువారం తరగతికి వెళ్లింది. దానిని తీసివేయాలని ఉపాధ్యాయిని కోరారు. అవమానంగా భావించిన బాలిక ఈ విషయాన్ని అదనపు కోర్టు మేజిస్ట్రేట్ అయిన తన తల్లికి చెప్పింది. విద్యార్థిని శుక్రవారం ఫిర్యాదు చేయడంతో హయత్ నగర్ పోలీసులు జీ హై స్కూల్ ప్రిన్సిపాల్ పూర్ణాదేవి శ్రీవాత్సవ, ఉపాధ్యాయినులు కస్తూరి, మాధవి, కవితలపై కేసు నమోదు చేశారు. విద్యార్థిని వారం రోజుల క్రితమే పాఠశాలలో చేరినట్లు తెలిసింది. వివాదంపై జి హై స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయి నులు విలేకరులతో మాట్లాడారు. తరగతి గదిలో మాత్రమే హిజాబ్ వద్దని విద్యార్థినికి చెప్పామన్నారు. పాఠశాల ఆవరణ, క్యాంటీన్ ఇతరచోట్ల ధరించవచ్చని సూచించినట్లు తెలిపారు. అంతకుమించి ఏమీ అనలేదని పేర్కొన్నారు. తన కూతురు ఫోను అడిగితే ఇవ్వలేదని, మేజిస్ట్రేట్ పాఠశాలకు వచ్చి తమను దూషించారని ఆరోపించారు. నిబంధనల ప్రకారమే తాము విద్యార్థినికి ఫోను ఇవ్వలేదు అని చెప్పారు.

## మానవత్వం చాటుకున్న మిత్రబృందం...

2014 ఎస్ఐ బ్యాచ్ (టీఎస్ %ఎ% ఎపి) వెల్ఫేర్ సొసైటీ...





**ఎల్బీనగర్ శుభ తెలంగాణ :** తోటి మిత్రుడు 2014 బ్యాచ్ కు చెందిన దుండిగల్ ఎస్సై ప్రభాకర్ రెడ్డి గుండెపోటుతో మరణించగా, ప్రభాకర్ రెడ్డి లేని లోటును ఎంతో కొంతో ఆ కుటుంబానికి, అతని కుమార్తెకు 2014 బ్యాచ్ (టీఎస్ %ఎ% ఎపి) వెల్ఫేర్ సొసైటీ తరపున ప్రభాకర్ రెడ్డి బ్యాచ్ మేట్స్ అందరు కలిసి ఇరవైఐదు లక్షల రూపాయలను చెక్కు రూపంలో 25 జూన్2023 ఆదివారం ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు హయత్ నగర్ లోని అతని అత్త నివాసంలో అందజేశారు. ఇరవైఐదు లక్షల రూపాయలలో, ఇరవై లక్షల రూపాయలను ప్రభాకర్ రెడ్డి కూతురు అక్షయరెడ్డి పేరు మీద మూడు సంత్సరాలు మ్యూచువల్ ఫండ్స్ రూపంలో ఫిక్స్ డ్ డిపాజిట్ చేయగా, మిగతా ఐదు లక్షల రూపాయలను ప్రభాకర్ రెడ్డి తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి భార్య లక్ష్మి ప్రసన్న, తల్లిదండ్రులు, ప్రభాకర్ రెడ్డి స్వంతఅన్న దయాకర్ రెడ్డి(ఎల్బీనగర్ ఎస్ఐ), 2014 బ్యాచ్ (టీఎస్ %ఎ% ఎపి) వెల్పర్ సొసైటీ అధ్యక్షుడు టాటా శ్రీధర్, రామకృష్ణ, శ్రీనివాసులు, ఎస్సైలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుని ఆత్మకు శాంతి చేకూరాలి...

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి...



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ పరిధిలో తెలంగాణ ఉద్యమకారులు కుక్కునూరు వెంకట్ రెడ్డి శనివారం ఉదయం మరణించిన నేపథ్యంలో ఆదివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు వారి యొక్క నివాసానికి వెళ్లి భౌతిక గాయానికి నివాళులు అర్పించారు. అనంతరం అంతిమయాత్రలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాడెమోశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు.

## రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ ను సద్వినియోగం చేసుకోండి

కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్ రావు

**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ లో ఎక్కువ సంఖ్యలో యువత పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్ రావు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..యువతకు ఉపయోగపడే పరికరాల ను అందజేయడమే లక్ష్యంగా ఈ రాజీవ్ గాంధీ ఆన్లైన్ తీసిన ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ పరీక్షలో 16 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు యువతి యువకులు పాల్గొనవచ్చు అని అన్నారు. ఈ క్విజ్లో నియోజకవర్గానికి ఒక మహిళకు స్కూటీ బంపర్ ప్రైస్ గా అందజేయడం జరుగుతుందని.... లాప్టాప్, స్మార్ట్ ఫోన్, ట్యాబ్ ను ఒకటి రెండు మూడవ బహుమతులు అందజేయడం జరుగుతుందని అన్నారు. పది స్మార్ట్ వాచీలు 10 ఇయర్ ప్యాడ్లు 10 హార్డ్ డ్రైవ్లు 10 పవర్ కూడా అందజేస్తామని తెలిపారు. బహుమతులు నియోజకవర్గ లెవెల్ లో ఉంటాయని ఈ పరీక్షలో టాప్ మహిళలకు సోనియా గాంధీ చేతుల మీదుగా స్కూటీ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.
అన్ లైన్ పరీక్ష జూన్ 2 న ఉదయం పది గంటల నుండి సాయంత్రం 6 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలుస్తుంది. కావున రాష్ట్ర వ్యాప్తంగా యువతీ యువకులు అన్ లైన్ రెజిస్టేషన్ చేసుకోవాలని సూచించారు. 7661899899 నంబరుకు మిస్ కాల్ ఇస్తే రిజిస్ట్రేషన్ లింకు వస్తుందని లేదా rajivgandhiyouthquiz.com లింకు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. నియోజకవర్గాల వారీగా ఈ పోటీలలో గెలుపొందిన యువతి, యువకులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కంకణ బదులు కావాలని అన్నారు.

## అధునాతన టెక్నాలజీతో కాకతీయ కాలువ మీద బ్రిడ్జిలు నిర్మిస్తున్నాం

### మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వెల్లడి





**శుభ తెలంగాణ :**బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలం సోన్ పెట్ – పోచంపాడ్ గ్రామాల మధ్య కాకతీయ కెనాల్ జీరో పాయింట్ వద్ద 1.24 కోట్ల వ్యయంతో, మెండోర – దూద్ గాం వద్ద కాకతీయ కెనాల్ పై 1.38 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జ్ నిర్మాణ పనులను ఆదివారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. అధునాతన టెక్నాలజీతో కాకతీయ కాలువ మీద ఈ బ్రిడ్జిలు నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. గతంలో ఈ ఒక్కో బ్రిడ్జ్ నిర్మాణం కోసం సుమారు 90 లక్షల వరకు మంజూరు చేశామని కానీ నీరు పారుతున్న సమయంలో సెంట్రింగ్ వేసి బ్రిడ్జిలు నిర్మించుకోవడం సాధ్యం కాలేదని అన్నారు. ఎండాకాలం సమయంలో కూడా బాల్కొండ నియోజకవర్గ రైతులు మక్కసజ్జ,పసుపు,నువ్వులు లాంటి పంటలు వేస్తారని వాటికి కాకతీయ కెనాల్ నీళ్లు అవసరమని వివరించారు. కెనాల్ లో నీళ్ళు ఆపకుంటే బ్రిడ్జ్ ల నిర్మాణ పనులు సాగట్లేదు,నీళ్లు ఆపితే నియోజకవర్గ రైతులకు ఇబ్బంది అవుతుంది. బ్రిడ్జి నిర్మాణాల వల్ల నాలుగు గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది. దాని కోసం ఆలోచన చేస్తుండగా అధునాత టెక్నాలజీతో సెంట్రింగ్ లేకుండా భీమ్స్,స్లాబ్ వేసే అవకాశం ఉన్నదని ఇంజనీర్ అధికారులు దృష్టికి తెస్తే ఆ పద్దతిలోనే చేద్దాం రైతులకు,ప్రజలకు ఎవరికి ఇబ్బంది లేకుండా బ్రిడ్జి ల నిర్మాణం పూర్తవుతుందని చర్చించామని వివరించారు. అందుకు అదనంగా నిధులు కావాలని అధికారులు అడిగారని, నాలుగు గ్రామాల ప్రజలు,బాల్కొండ రైతుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని సీఎం కేసిఆర్ కి పరిస్థితిని వివరించి అదనంగా మరో 50 లక్షలు మంజూరు చేశామని తెలిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న ఈ బ్రిడ్జిల పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని,నీటి విడుదలకు ఇబ్బంది లేకుండా మరో రెండు నెలల్లో పనులు పూర్తవుతాయని మంత్రి చెప్పారు. తన విజ్ఞప్తి మేరకు ప్రజలు,రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని నూతన టెక్నాలజీతో బ్రిడ్జ్ నిర్మాణానికి సీఎం కేసిఆర్ అదనంగా నిధులు ఇచ్చారని,నాలుగు గ్రామాల ప్రజలు,బాల్కొండ నియోజకవర్గ రైతాంగం పక్షాన సీఎం కేసిఆర్ కి మంత్రి తన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మంత్రి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు,మండల నాయకులు,రైతులు,ప్రజలు,బి ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### పిఎసిఎస్సి డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్

**ఇబ్రహీంపట్నం శుభ తెలంగాణ :**తెలుగు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రైతు బంధు పథకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్సి డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ అన్నారు. ఇప్పటి వరకు రైతుబంధు సాయం అందని వారు, కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన వారు సంబంధిత అధికారి వద్ద దరఖాస్తులు సమర్పించాలి. గతంలో రైతుబంధు సాయం పొందుతున్న వారు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. తమ పేరిట పట్టా భూములు ఉండి ఇప్పటి వరకు రైతుబంధు పొందని వారు, కొత్తగా భూములు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈనెల 19 వరకు రిజిస్ట్రేషన్లు పూర్తయిన భూములను పరిగణలోకి తీసుకోనున్నారు. దరఖాస్తుతో పాటు భూమి పాస్‌బుక్కు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలను స్థానిక వ్యవసాయ విస్తరణాధికారులకు అందించాల్సి ఉంటుందని

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com